

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 21 | జూలై | 2025 | పేజీలు : 17


# డీసీసీల పగ్గాలు ఎవరికో...!

- తుది దశకు నూతన కమిటీ నియామకం
- జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త కార్యవర్గం
- స్థానిక ఎన్నికల ముందే ప్రకటన ఉండే అవకాశం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 20, మేజర్ న్యూస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి)ల కసరత్తు తుది ద శకు చేరుకుంది. త్వరలో నే కొత్తగా జిల్లా కార్యవర్గం కొలువు దీరనుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 2లో..



# బంగారు బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ

- వంచనగిరిలో వైభవంగా బోనాల మహోత్సవం
- కోట మైసమ్మకు బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ
- పెద్ద సంఖ్యలో హాజరైన కొండా అభిమానులు

గీసుగొండ జులై 20 మేజర్ న్యూస్ (సూర్య): కొండా దంపతుల స్వగ్రామం వంచనగిరి గ్రామం లో కోట మైసమ్మ బోనాలు వైభవంగా జరిగాయి. డప్పు చప్పుల్ల మధ్య,డీజే ఆట పాటలతో, పోతు రాజుల విన్యాసాలతో వైభవంగా నిర్వహించారు. దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,తన కూతురు సుష్మిత పటేల్ తో కలిసి వంచనగిరి లోని తమ ఇంటి నుండి బంగారు బోనంతో కోట మైసమ్మ మిగతా 2లో..

## శరవేగంగా కొండాపూర్ మోరంచ వంతెన నిర్మాణం

- రూ.15 కోట్ల నిధులతో కొనసాగుతున్న నిర్మాణం పనులు
- మొత్తం వంతెన పై 15 స్లాబ్ ల ఏర్పాటు
- చివరి దశకు చేరిన ఫౌండేషన్ పనులు
- త్వరలో స్లాబ్ పనులకు స్వీకారం చుట్టనున్న అధికారులు
- తీరనున్న వాగవతలి గ్రామాల ప్రజల కష్టాలు



2 లో

## క్రికెట్ స్టేడియం, తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేల బృందం
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి
- వరంగల్ నగరాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి



5 లో



## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## ఫెర్టిలైజర్ యజమానులు, వ్యవసాయ అధికారులు కుమ్మక్కు

యూరియా ధరకు రెక్కలు

5 లో





## డీసీసీల పగ్గాలు ఎవరికో...!

మొదటి పేజీ తరువాయి..

అన్ని జిల్లాలకు కొత్తగా నియామకం కోసం పరిశీలనలు, వడపోతలు జరగుతున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. స్థానిక ఎన్నికల ముందే ప్రకటించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్ష పదవి కోసం ఎవరికి వారు సైలెంట్ గా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో డిసిసి పీఠం కోసం డిమాండ్ పెరిగింది. దీంతో ఈ పీఠం దక్కించుకునేందుకు నాయకులు ఎవరికి వారే రేసు గుర్రాల మాదిరిగా పోటీ పడుతున్నారని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అ యితే డీసీసీ లను మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధి నాయకత్వం అడుగులు వేస్తోంది. డీసీసీ పార్టీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించడమే కాకుండా ప్రజా ప్రతినిధులు, నాయకుల మధ్య సమన్వయం చేస్తూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక లోనూ క్రియాశీలకంగా డీసీసీ లు మారనున్నాయి. అంతేకాకుండా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లాల్సిన బాధ్య త వారి పై ఉంది . అనుబంధ విభాగాలు, కార్యకర్తలు, సభ్యత్వాలు , ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల నాటికి ప్రజల్లో పార్టీని పటిష్టం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అన్నింటిని లెక్కలోకి తీసుకుని నూతన డీసీసీ ఎంపిక ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో డిసిసి లో ఎవరికి చోటు ఎలా ఉండబోతున్నదనే అంశం పైనే పార్టీ వర్గాల్లో అసక్తి నెలకొంది. ఐదేళ్ల కాలానికి జిల్లా అధ్యక్ష పదవి, ప్రధాన కార్యదర్శి , ఉపాధ్యక్షులు, కార్యదర్శులు , సంయుక్త కార్యదర్శి , కోశాధికారి తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులను నియమించాల్సి ఉంది. జిల్లా కమటీల ఎంపిక పై రాష్ట్ర నాయకత్వం క్షుణ్ణంగా పరిశీలనలు చేస్తోందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఈక్రమంలో సామాజిక తూకం పాటంచనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో రొటేషన్ చూస్తే జిల్లాకు ఏ వర్గానికి అధ్యక్ష పీఠం దక్కుతుందోననే అసక్తి నెలకొంది. పార్టీ ప్రతి పక్షంలో ఉండి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే జిల్లా బాధ్యతలు చేపట్టారు. అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితులు మారాయి. ఈ నేపథ్యంలో డిసిసి అధ్యక్ష పీఠం పలువురు నేతలు దృష్టి సారించారు. ప్రస్తుతమున్న డీసీసీ అధ్యక్షులను మారిస్తే తమకు అవకాశం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. తమకు అవకాశాలు ఇవ్వాలని నేతలను కోరుతున్నారు. ఇక గ్రామ, మండల, జిల్లా స్థాయి ఎన్నికల్లో టికెట్ ఆశించే నాయకులు పార్టీ పదవులకు దూరంగా ఉంటున్నారు. ఈక్రమంలో అన్నింటిని లెక్కలోకి తీసుకుని నూతన డీసీసీ ఎంపిక ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## బంగారు బోనమెత్తిన

# మంత్రి కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి..

,రేణుకా ఎల్లమ్మ వద్దకు మహిళలతో తరలివెళ్లి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మైసమ్మ తల్లికి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు.కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ, నాయకులు గోపాల నవీన్ రాజ్,వీరగోని రాజ్ కుమార్, రడం భరత్,గోనె మల్లారెడ్డి,కొండా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# శరవేగంగా కొండాపూర్ మోరంచ వంతెన నిర్మాణం

**రూ.15 కోట్ల నిధులతో కొనసాగుతున్న నిర్మాణం పనులు**

**మొత్తం వంతెన పై 15 స్లాబ్ ల ఏర్పాటు**

**చివరి దశకు చేరిన ఫౌండేషన్ పనులు**

**త్వరలో స్లాబ్ పనులకు స్వీకారం చుట్టనున్న అధికారులు**

**తీరనున్న వాగవతలి గ్రామాల ప్రజల కష్టాలు**

గణపురం,జులై 20 మేజర్ న్యూస్ సూర్య: కొండాపూర్, వెలుతుర్లపల్లి, గ్రామాల మధ్య మోరంచవాగు వంతెన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి వాగు కాజ్ వే పై





భారీగా వరద ఉధృతి పెరగడం వల్ల గణపురం మండల కేంద్రంతో వాగవతలి గ్రామాల ప్రజలకు సంబంధాలు తెగిపోయెవి. వర్షాకాలంలో సుమారు నెలరోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగేది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వంతెన నిర్మాణం కోసం పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణానికి సుమారు 15 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఫౌండేషన్ పనులు చివరి దశకు చేరగా 15 స్లాబ్ లు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వంతెన నిర్మాణం కొనసాగుతున్న క్రమంలో మోరంచ వరద నీటిని ఒకవైపు కాల్వ తీసి తరలిస్తున్నారు. ఈ సీజన్ లో వర్షాలు లేకపోవడం వల్ల వంతెన నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయి.వంతెన పూర్తయితే వాగవతలి సుమారు 20 గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు పడనుంది.





# కాంగ్రెస్ ను తరిమికొట్టే రోజులు వచ్చాయి

సీఎం కు స్థానిక ఎన్నికల భయం పట్టుకుంది

ఓడిపోతామనే భయంతో కాలయాపన

20నెలలు కావస్తున్న కాంగ్రెస్ చేసింది ఏం లేదు

స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

పార్టీకి ద్రోహం చేసినవారిని తిరిగి తీసుకొం

రిజర్వేషన్ల పేరుతో బీసిలను మోసంచేస్తున్న ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే - చల్లా ధర్మారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న

గీసుగొండ-సంగెం మండలాల కార్యకర్తలు





గీసుగొండ జులై 20 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని,రానున్న స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలు ఆలస్యం చేస్తున్నాడని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఊకల్ క్రాస్ సమీపంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో గీసుగొండ,సంగేమ్ మండలాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశానికి చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్రెడ్డి పాలనకు పతనం మొదలైందని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ సమాజం ఏవగించుకుంటున్నా సీఎం రేవంత్రెడ్డి తీరు మారలేదని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ అమలు చేయడంలేదని అన్నారు.తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు.తన చేతకానీ పాలనలో చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేక దిక్కుతోచని సీఎం రేవంత్ రెడ్డి నోటి దురదతో తెలంగాణ ఆత్మగౌరవానికి మచ్చ తెస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రవర్తన సీఎం కుర్చీకే తీరని కళంకం అన్నారు.కేసీఆర్ను ఆయన కుటుంబాన్ని తిట్టందే రేవంత్కు పూట గడవదని,కేసీఆర్ స్మరణ లేకుండా రేవంత్ రెడ్డికి నిద్ర కూడా పట్టదన్నారు.ఆరు గ్యారెంటీలు,420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆ్ర అక్కసుతో రేవంత్రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రశ్నించే వారిపై బూటకపు కేసులు,అక్రమ నిర్బంధాలు అమలుచేస్తున్నారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలైన రూ.2 లక్షల రుణమాఫీ,వడ్లకు బోనస్ ఏమైంది. రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదని,పింఛన్ రూ.4వేలకు పెంపు,ఆడబిడ్డలకు స్కూటీలు, మహిళలకు రూ.2,500 హామీలు ఎటుపోయాయని ప్రశ్నించారు.రైతులను నట్టేట ముంచింది రేవంత్ ప్రభుత్వం అన్నారు.18 నెలల కాలంలో 700 రైతులు ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందారని,రైతుల ఉసురు రేవంత్ రెడ్డి కి తాకుతుం దన్నారు. వ్యసాయానికి ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వమన్నారు.వీటన్నింటినీ ప్రజలు మర్చిపోవాలని బీసీ రిజర్వేషన్ అంశాన్ని పెద్దగా చేసి డ్రామాలు ఆడుతున్నార న్నారు .కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైం దన్నారు.కాంగ్రెస్ చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు.వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,బోడకుంట్ల ప్రకాష్,సుంకరి శివ,ముంత రాజయ్య,గోలి రాజయ్య,గుర్రం రఘు,సంగెం మండల పార్టీ అధ్యక్షులు సారంగ పాణి,నిమ్మగడ్డ వెంకన్న,బిఆర్ఎస్ యూత్ నాయకులు బాలకృష్ణ ,సిరీసే శ్రీకాంత్,మంద రాజేందర్,అజార్ మున్నా, ప్రమోద్, అభిషేక్, బిఆర్ఎస్ కార్యకర్తలు, చల్లా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి సిపిఐ

కాజీపేట జూలై 20 మెజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 62వ డివిజన్ వైయస్సార్ నగర్ లో గ్రామ శాఖ కార్యదర్శి రిల్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో సిపిఐ గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ ఇటీవల కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని, కాజీపేటలో నిర్మాణం అవుతున్న కోచ్ ఫ్యాక్టరీ కోసం రైతులు తమ భూమిని ఇచ్చిన రైతులకు లేదా వారి కుటుంబ సభ్యులకు రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇవ్వాలని, అదేవిధంగా స్థానిక యువకులకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, కాజీపేట మండల కార్యదర్శి మాలోతు శంకర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు రవి, యాకయ్య, బంతిపూల రాజేశ్వరి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళ కల నెరవేరుతుంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### దమ్మన్నపేటలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, మంజూరు పత్రాల పంపిణీ

రేగొండ, జూలై 20, మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల కల నెరవేరుతుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఆదివారం రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నిర్మించబోయే ఇండ్లకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ... గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్క ఇంటినైనా





పేదలకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి, గడిచిన పదేళ్లలో నలిగిన పేదలకు గృహ కలను సాకారం చేస్తోందని తెలిపారు. ఏ ఒక్క అర్హుడూ ఇంటి కోసం ఎదురుచూస్తూ ఉండకూడదని, ప్రతి పేద కుటుంబానికి ఓ గృహం ఉండాలన్నదే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు,సహకార సంఘం చైర్మన్ విజ్జన్ రావు, టౌన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కోటంచ ఆలయ చైర్మన్ భిక్షపతి పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ జిల్లా,మండల,యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మండల నూతన కమిటి ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా పిట్టల భాస్కర్ ఏకగ్రీవం

వర్ధన్నపేట జూలై 20 (మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో అదివారం ముదిరాజ్ సంఘం మహా సభ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ముదిరాజ్ సంఘం మండల కమిటిని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు పోన్నం మొగిలి, మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్యల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహిం చారు. మండల నూతన అధ్యక్షుడిగా పిట్టల భాస్కర్, ఉపాధ్యాక్షులుగా నారేల్లి సుధాకర్, యాదయ్య, అనిల్, ప్రధాన కార్యదర్శిగా పొన్నం స్వామి, సహాయ కార్యదర్శిగా శ్రీను, ఎల్లయ్య, ప్రచార కార్యదర్శిగా అల్లి చిన్న కొమురయ్య, కోశాదికారిగా ఇత్తబోయిన సోమయ్య, సభ్యులుగా చొ ఉప్పరి కొమురయ్య, ఎల్లయ్య, బిక్షపతి, తదితరులను నూతన కమిటీగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పోన్నం మొగిలి, మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఏ స్టేట్ సస్వీనర్ శానబోయిన రాజ్కుమార్, ముదిరాజ్ జిల్లా యూత్ అధ్యక్షుడు పోలు అమర్చందర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సాగునీరు ఇవ్వకుండా

# గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



### మైలారం రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయకుంటే సీఎం ఇంటిముందు ధర్నా చేస్తా.. మాజీ మంత్రి ఎర్రబెల్లి

### నిలిచిపోయిన కాల్వ పనులను వెంటనే పునరుద్ధరించాలి ఎర్రబెల్లి

రాయపర్తి జులై 20 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు దేవాదుల కాలేశ్వరం ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజమెత్తారు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతులకు ఇప్పటివరకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా మైలారం రిజర్వాయర్లోకి సాగునీరు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు ఇప్పటికైనా మైలారం రిజర్వాయర్ లోకి నీరు అందించకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు రైతుల కోసం ధర్నా చేస్తానని ఆయన హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేదని రైతుల పట్ల ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు రైతులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించకుండా గోసపెడుతున్నారన్నారు కాలేశ్వరం దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎస్ఆర్ఎస్పి కెనాల్ కాలువలు ద్వారా మైలారం రిజర్వాయర్ లోకి నీరు అందించినట్లయితే రైతులకు సాగునీరు అంది భూగర్భ జలాలు పెరిగి బోర్లు బావులు లలో నీరు సమృద్ధిగా ఉండడం వలన రైతులు వ్యవసాయానికి వినియోగించుకుంటారన్నారు గత తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించి ఎరువులకు ఎలాంటి కొరత లేకుండా ఉండేది అన్నారు రైతులు నీళ్లు బందు చేయాలని మాకు ఫోన్ చేసేది అన్నారు అలాంటిది నేడు మైలారం రిజర్వాయర్లో నీరు లేక వెల వెల లాడుతూ బోసిపోయిందన్నారు కేశవపురం గ్రామంలో ఆగిన దేవాదుల సబ్ కెనాల్ పనులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కాలువలు పూర్తి అయితే కాలువలకు ఎగువ గ్రామాలు అయినా కొలనుపల్లి కొండూరు బురహానుపల్లి కాట్రపల్లి పోతిరెడ్డిపల్లి గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పట్టించుకుని రైతుల పక్షాన నిలబడి ఎస్సారెస్సి కాలువల ద్వారా సాగునీరు తీసుకువచ్చి రిజర్వాయర్లను నింపాలని ఆయన డిమాండ్ చేశారు ఐదు రోజులలో రైతులకు సాగునీరు అందించకుంటే రైతుల పక్షాన ఎంతకైనా తెగిస్తాను అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మూణావత్ నరసింహ నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి కత్ర రవీందర్ రెడ్డి గజవెల్లి ప్రసాద్ తాళ్లపల్లి సంతోష్ సుధాకర్ ఎండి అన్వర్ సింహాద్రి ఎల్ల స్వామి మొర్రి రాజేందర్ చిడిమిళ్ళ అశోక్ పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకి లేదు

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి



వర్ధన్నపేట జూలై 20 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడిచిన రైతలకు సాగునీరు అందించేలేని అసమర్ధుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను విమర్శించే స్థాయి లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ ఎంపిపి అన్నమనేని అప్పారావులు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గోదుమల మధుసుధన్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ దేవాదుల ప్రాజెక్టు నుండి వర్ధన్నపేట మండలంలో ఏ ఒక్క చెరువుగాని, కుంటగాని సాగునీరూ తీసుకురాలేకపోయారిని ఎద్దెవా చేశారు. మండలంలో చెక్ డ్యాంలు తెగిపోతే ఇప్పటి వరకు ఎలాంటి శాశ్వత మరమ్మత్తులు చేయలేకపోయరన్నారు. మండలంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు రాకా రైతులు కనీసం 2శాతం నాట్లు కూడా వేయలేదని అన్నారు. సాగునీరు మీద కనీసం అవగహన లేని ఎమ్మెల్యే నాగరాజు చరిత్ర తెలసుకొని మాట్లాడుతే బాగుంటుందన్నారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావును విమర్శించడం మీకు తగదని ఆ రోజుల్లో ఎస్సారెస్పీ కాలువ వర్ధన్నపేట మండల మీదుగా వెళ్లేందుకు కృషి చేశారన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు నిర్మించి ఎస్సారెస్పీలోకి నీరు రాకుండా చేయడం వలన దానికి అడ్డుకోని మహారాష్ట్ర జైలు పాలైన చరిత్ర దయాకర్రావుది అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎండకాలంలో సైతం ప్రతి చెరువులను, కుంటను నింపిన చరిత్ర దయాకర్రావుది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చొప్పరి సోమలక్ష్మీ సోమయ్య, మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, పెంచాల కుమారస్వామి, పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొండేటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి వసంత్నాయక్, గ్రామ అధ్యక్షుడు అంబటి ఎల్లయ్య, పట్టణ ఎస్సీ సెల్ అయిత ఎల్లయ్య, పట్టణ యూత్ నాయకులు తిరుపతి సురేష్, లేబర్తి గ్రామ ఇంచార్జ్ కంజర రవి. మైనా నాయకులు ఎండి రహీం, డివిజన్ అధ్యక్షులు భూక్య రామన్న, పిఏసిఎస్ డైరెక్టర్ భూక్య రాము, తదితరులు పాల్గోన్నారు.

# క్రికెట్ స్టేడియం, తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేల బృందం**

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**

**వరంగల్ నగరాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసేందుకు**

**పూర్తి సహాయ సహకారాలు అందిస్తా**

**సీఎం రేవంత్ రెడ్డి**



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ లో ప్రత్యేక క్రికెట్ స్టేడియం, తెలంగాణ క్రీడా పాఠశాల మంజూరు చేయాలని యువత విద్యార్థుల నుండి డిమాండ్ ఉందని ప్రత్యేక క్రికెట్ స్టేడియం మంజూరు చేస్తే వరంగల్ మహా నగరానికి మనిహారంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే బృందం విజ్ఞప్తి చేసింది. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్. నాగరాజులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలను స్థాపించడం ద్వారా రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడానికి, క్రీడలను ప్రోత్సహించడానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు అభినందనలు తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రాతినిధ్యం వహించిన అనేక మంది క్రీడా దిగ్గజాలు ఉన్నారని, వారిలో చాలా మందికి కేంద్ర ప్రభుత్వం నుండి అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా లభించాయని సీఎం దృష్టికి తీసుకవెళ్లారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని, ఇందులో జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడలు, ఆటలకు సేవలు అందిస్తోందని తెలిపారు. స్టేడియం రాష్ట్ర , జిల్లా స్థాయి విద్యార్థులు, ప్రాంతీయ క్రీడాకారులు సాధారణ శిక్షణ కోసం ఉపయోగించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం వరంగల్ మహా నగరం అన్ని వైపులా విస్తరిస్తూ జనాభా పెరుగుతోందని, ప్రస్తుత స్టేడియం క్రీడాకారుల అవసరాలను తీర్చలేక పోతుందని వివరించారు. అందుకోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయవలసిన అవసరం ఉందని వారు తెలిపారు. ఇది విద్యా అభ్యాసం, ప్రత్యేక క్రీడా శిక్షణలు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు, అథ్లెట్లపై దృష్టి పెడుతుందని కోరారు. క్రీడా పాఠశాల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ కుడా భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలోని సర్వే. నెం. 325లో 20 ఎకరాల భూమి జాతీయ రహదారి 163కి అనుకోని నగరానికి దగ్గరగా అందుబాటులో ఉందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ ఉత్తర తెలంగాణలో ఒక విద్యా కేంద్రంగా ఉందని, ఇక్కడ నిట్, కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 3 మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అనేక విద్యా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రీడా రంగంలో క్రికెట్ అత్యంత ప్రాముఖ్యత క్రీడ కావడంతో చాలా మంది యువత, విద్యార్థులు క్రికెట్ ఆడటానికి ఆసక్తి చూపుతున్నారని అందువల్ల వరంగల్లో ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని యువత , విద్యార్థుల నుండి డిమాండ్ ఉందని తెలిపారు. వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, అందులో భాగంగానే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్, ఓఆర్ఆర్, మెగా టెక్స్టైల్ పార్క్ మొదలైన వాటికి భారీ గా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే వరంగల్ నగరంలో ప్రత్యేక క్రికెట్ స్టేడియం మంజూరు చేస్తే వరంగల్ మహా నగరానికి మనిహారంగా మారుతుందని వారు కోరారు. హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉనికిచెర్ల గ్రామంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన 30 ఎకరాల ప్రభుత్వ కుడా భూమి అందుబాటులో ఉందని, ఇది జాతీయ రహదారి 163కి ఆనుకుని ఉందని పేర్కొన్నారు. వరంగల్ నగరానికి తెలంగాణ క్రీడా పాఠశాల, ప్రత్యేక క్రికెట్ స్టేడియంను వీలైనంత తొందరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల బృందం చేసిన విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత శాఖ సెక్రెటరీకి ఫోన్ చేసి వరంగల్ నగరంలో తెలంగాణ క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలించి అందుకు అవసరమైన విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ నగరాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసేందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, అతి త్వరలో క్రీడా పాఠశాల , క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫెర్టిలైజర్ యజమానులు, వ్యవసాయ అధికారులు కుమ్మక్కు

**యూరియా ధరకు రెక్కలు**

**పట్టణాలకే పరిమితమైన అధికారులు**

**ఇబ్బందుల్లో మండల రైతులు**

కాటారం, జూలై 20 , మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రంలో రుతుపవనాలు ముందస్తుగా రావడం ఖరీఫ్ సీజన్ మే చివరి వారంలో లోనే ప్రారంభమైంది. వర్షాలు కురవడంతో రైతులు పత్తి పంటలను విరివిరిగా సాగు చేశారు. దీనిని ఆసరా చేసుకున్న ఫెర్టిలైజర్ యజమానులు , వ్యవసాయ అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా ధరలకు రెక్కలొచ్చాయి. మండలంలోని 24 గ్రామ పంచాయతీలో రైతులు, పత్తి ,వరి పంటలు మాత్రమే సాగు చేస్తున్నారు. వ్యవసాయ అధికారు పట్టణాలకే పరిమితం కావడంతో రైతులకు అవగాహన లేక, వేరే పంటల జోలికి వెళ్లకుండా పత్తి వరి పంటల సాగు పైనే మక్కువ చూపుతున్నారు. మండల అధికారులు గ్రామాలలో పర్యటించి పండించే పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తే లాభసాడిగా ఉండే పంటలపై దృష్టి సారించే అవకాశాలు ఉన్నాయి. మండల కేంద్రంలో ఉండవలసిన వ్యవసాయ అధికారులు పట్టణాలకే పరిమితం కావడం, అడపదడపా కార్యాలయాలకు హాజరవ్వడం, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు








పాల్గొని కాలం వెళ్లదీస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో పనిచేయవలసిన వ్యవసాయ విస్తరణ అధికారులు సైతం మండలానికి పరిమిత అవడం తో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలపై రైతులకు సరైన అవగాహన లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు రైతులకు తెలియడంలేదని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడు తున్నప్పటికీ గ్రామాలకు దరి చేరడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో సాగు చేస్తున్న విస్తీర్ణంపై వ్యవసాయ అధికారులకు సరైన అవగాహన లేకపోవడంతో మండలం యూరియా కొరత వాటిలినట్టు తెలుస్తుంది. మండలంలో పంటల సాగుపై నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపాల్సిన అధికారులు పంపకపోవడంతో యూరియా కొరత ఏర్పడినట్లు తెలుస్తుంది. దీన్నే ఆసరాగ చేసుకున్న ఫెర్టిలైజర్ యజమానులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 45 కిలోల యూరియా బస్తా ధర సుమారు రూ.266.50 ఉండగా, రు.300 నుండి 350 వరకు అమ్ముతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు ఎమ్మార్పీ ధరకే యూరియాను అందించాలని కోరుతున్నారు. రైతుల నుండి అక్రమంగా వసూలు చేసిన ఫెర్టిలైజర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి కాంగ్రెస్ జూలై 20 మేజర్ న్యూస్: భూపాలపల్లి నియోజకవర్గంలో నేడు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంత్రుల పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ను ఎమ్మెల్యే మీడియాకు వివరించారు. ఉదయం 11 గంటలకు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించిన అనంతరం స్థానిక హైస్కూల్ గ్రౌండ్ లో జరిగే పబ్లిక్ మీటింగ్ లో మంత్రులు పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జెన్ కో సీఎస్ఆర్ నిధులు రూ.5.5 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బస్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు పాల్గొని, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయనున్నారు. అనంతరం భూపాలపల్లి భాస్కరగడ్డలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి, అనంతరం ఎస్పీ కార్యాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.100 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన జిల్లా గ్రంథాలయాన్ని మంత్రులు, ఎంపీ ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటిలోనూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం, జులై 20,( మేజర్ న్యూస్ సూర్య ): పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో,ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. లబ్ధిదారుల వివరాలు,చిడురాల లక్షపతి అరవై వేలు,.చేరుకుల శ్రీమతి ఇరవై ఒక వేయి,అంతటి సునీత ముప్పయి ఐదు వేల ఐదు వందలు,పడల రూషవిత నలభై ఏడు వేల ఐదు వందలు,వావిలాల చాటమ్మ ఇరవై ఒక్క వేయి,గగురి శకుంతల పదకొండు వేలు,మామిడి పద్మ పదిహేడు వేలు,గద్దల సమ్మక్క అరవై వేలు,.కుమ్మరి సమ్మయ్య పద్నాలుగు వేలు,తాటిపెల్లి జ్యోతి యాభై వేలు,పొనగంటి ధనలక్ష్మి ఇరవై ఏడు వేల ఐదు వందలు,రత్నం సారయ్య యాభై ఒక వేయి గల లబ్ధిదారులకు మొత్తం మూడు లక్షల అరవై నాలుగు వేల రూపాయలు గల చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ అధ్యక్షులు బండారి లక్కీ,శివాలయం కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ సిరాజ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,మండల సహాయ కార్యదర్శి ఉమ్మనేని రమేష్,పెండ్యాల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గణపురం,జులై 20 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఓ గుజ్జుల లావణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని లావణ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు కేజీబీవీ లో సంప్రదించాలన్నారు.

# కొడవటంచ ఆలయ పాత వైభవానికి నూతన రూపం

### క్రిష్ణ శిలలతో గోడ నిర్మాణం ప్రారంభం

రేగొండ, జూలై 20, మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని కొడవ టంచ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం పునరుద్ధరణ పనుల్లో భాగంగా, ఆలయాన్ని తిరిగి పునఃప్రతిష్ఠితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జీర్ణోద్ధరణ కార్యక్రమాలు ఆదివారం నాడు అర్చకుల వేద మంత్రోచ్చారణల నడుమ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా ఆలయా నికి క్రిష్ణ శిలలతో గోడ నిర్మాణం ప్రారంభమైందని ఆలయ కార్యని ర్వాహణాధికారి మహేష్ తెలిపారు. ఇది పునర్నిర్మాణ దశలో కీలక ఘట్టంగా అభివర్ణించ



బడుతోంది. ప్రధాన ఆలయం నిర్మాణంలో కొనసాగుతుండగానే పూజా కార్యక్రమాలు ఎక్కడా ఆగకుండా, భక్తుల ఆధ్యాత్మికతకు భంగం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఆలయం పక్కనే తాత్కాలిక బాలాలయం ఏర్పాటు చేసి స్వామివారి పూజలు నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఈ పుణ్య కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఎండోమెంట్ విభాగానికి చెందిన అసిస్టెంట్ స్థపతి గణేష్, శివశంకర్, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, గ్రామస్థులు భాస్కర్, కోటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## జూలై 23న విద్య సంస్థల బంద్ ను

# విజయవంతం చేయండి




### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రాకేష్

ఏటూరునాగారం. జులై 20. మేజర్ న్యూస్ సూర్య: భారత విద్యార్థి ఫెడరేష న్ (ఎస్ఎఫ్ఐ) ఏటూరు నాగారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ.మండల కార్యదర్శి బట్ట స్వామి అధ్యక్షతన ఆదివారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రాకేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా ఎస్ఎప్ఐ గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు తీసుకో డం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. కెసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రధాన పాత్ర పోషించాయి. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకా యిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ2 కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు.

ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ. నాయకులు బాలు,ధనుష్,రాకేష్, ప్రవీణ్, సాంబశివరావు,సాయి తదితరులు పాల్గొన్నార.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

## ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

## ఈనెల 27వ తేదీన ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభను విజయవంతం చేయాలి

## ఆదివాసీ నాయకులు

కాటారం, జూలై 20, మేజర్ సూర్య న్యూస్: దండకారణ్యంలో ఆదివాసుల పై దాడులను ఆపివేయాలని ఆదివాసీ నాయకులు అన్నారు. కాటారం మండల కేంద్రం లో జులై 27వ తేదీన తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక, మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యాకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి



కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామి కవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ముడిమడుగుల మల్లన్న. దాముక లక్ష్మణ్, టి. రత్నకుమార్, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, పీక కిరణ్, ఐతా బాపు, లెనిన్, ఆదివాసీ నాయకులు సుంకరి మల్లేష్, పాలం రాజేందర్, సోదుల శంకర్, కత్తెర్ల మధునయ్య, అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నకోడెపాక కార్యకర్తకు మద్దతుగా సీపీఐ నేతలు

## పాదం కోల్పోయిన సాంబయ్యను హన్మకొండలో పరామర్శించిన పార్టీ నాయకులు

కొత్తపల్లిగోరి (రేగొండ), జూలై 20, మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడెపాక గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త పనికెళ్ల సాంబయ్య అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్నాడు. గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ, కుడికాలు ఇన్ఫెక్షన్కు గురై చివరకు మోకాలు వరకు తొలగించాల్సి వచ్చింది. ప్రస్తుతం హన్మకొండలోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాంబయ్యను ఆదివారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి శాంతికుమార్, సీనియర్ నేత గుంటి చంద్రమౌళి పరామర్శించారు. సాంబయ్య వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందినవాడని, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్నారని నేతలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సహాయ హస్తం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన కార్యకర్తకు సీపీఐ తరఫున ఎలాంటి సాయం అవసరమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గణపురం,రూరల్ జూలై 20 మేజర్ న్యూస్ సూర్య: పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గణపురం మండల కేంద్రంలో జరిగింది. 1996-97 సంవత్సరంలో విశ్వభారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా తాము చదువుకున్న సమయంలోని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



తాడ్వాయి జూలై 20మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ నాయకుడు గౌని అంజయ్య గౌడ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు కలిసి పరామర్శించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చల్ల రజనీకార్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన గ్రామస్తులు

కాటారం, జూలై 20, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శ్రీధర్ కూతురు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. శ్రీధర్ ఆర్థిక స్తోమత లేక చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతూ ఉండడంతో వారికి అండగా ఉందామని సోషల్ మీడియా వేదికగా గ్రామ ప్రజలు , యువకులు కొందరి వారికి తోచిన విధంగా వాట్సప్ వేదికగా ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం పంపించారు. దీని ద్వారా వచ్చిన మొత్తం డబ్బులు రూ 73400 ఆదివారం రోజున గ్రామస్తులు హాస్పటల్ కు వెళ్లి అందించినట్లు తెలిపారు.

# తాడిచర్ల లో మహిళల గోరింటాకు వేడుకలు



మల్హార్, జూలై 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయమైన ఆషాఢ మాసం సందర్భంగా మహిళలు గోరింటాకు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు చేతులకు,పాదాలకు గోరింటాకు పెట్టుకుని ఆనందంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గోరింటాకు ఆధ్యాత్మికతతో పాటు తెలుగు సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగ అని తెలిపారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు




మల్హార్, జులై 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం లో తాడిచర్ల గ్రామానికి చెందిన తాండ్ర జక్కమ్మ అనారోగ్య కారణాలతో మరణించగా. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి పార్థివ దేహాన్ని ఆదివారం సందర్శించి నివాళులు అర్పించారు. అలాగే ఆకుల ఓదెలు, ఎండి అలీమ్ లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడద్దు అండగా మేము ఉంటాం అని ధైర్యం చెప్పారు. కిషన్ రావు పల్లిలో పొలం రామయ్య, గాదంపల్లిలో గాదం భూదమ్మ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానికం ముంగిట పార్టీలలో వర్గ పోరు




- కమలాపూర్ ప్రధాన పార్టీలలో అసమ్మతి రాగాలు !
- అధిష్టానానికి తలనొప్పిగా మారిన వర్గ పోరు !
- చాప కింద నీరులా గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్న యువ నేతలు !
- టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ గా పోటీ !
- ఎప్పుడు ఒకరి గెలుపు కోసం పని చేయడమేనా ?
- మేమూ పోటీ చేసి గెలవగలం !
- స్థానిక పోరులో సత్తా చాటగలం అంటూ పార్టీలకు అల్టిమేటం జారీ చేస్తున్న యువ నేతలు !




కమలాపూర్ 20 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో కమలాపూర్ మండలంలో రాజకీయం రణరంగంగా మారుతుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలలో నువ్వా నేనా అన్నట్టు గా గ్రూప్ రాజకీయాలకు తెరలేపుతూ ప్రజలను,నమ్ముకున్న కార్యకర్తలను అయోమయానికి గురి చేసే పరిస్థితులు ఉన్నాయి. పార్టీలలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న వారే స్థానిక పోరులో టికెట్ కోసం ఒకరిపై ఒకరు అధిష్టానం వద్ద దుమ్మెత్తి పోసుకుంటున్నారు. కడుపునిండా తిన్నవాడే మళ్ళీ పదవుల కోసం కొట్లాడితే ఎట్లా అంటూ ఓట్లు వేయించాడానికే మేమా.. ప్రజా ప్రతినిధులుగా మేము పనికి రామా అంటూ పెద్దల వద్ద గగ్గోలు పెడుతున్నారు అంట. ఇలా ఐతే మేము ఎలా పనిచేయగలం అంటూ పార్టీ నిఖ్సాన లీడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంట. పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో ప్రశించి కేసుల పాలైన మాకు ఎం న్యాయం చేస్తారో చేయండి అంటూ నిలదీస్తున్నారు అంటూ బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. మరికొద్ది మంది సీనియర్ నాయకులు అయితే పార్టీకి ఇన్ని ఏండ్లు పడిన కష్టం చాలు రాజకీయాల నుండి తప్పుకుని ఏదో ఒక పని చేసుకుని బ్రతుకుతాం అని హైదారాబాద్ పయనం కట్టినవారు ఉన్నారు. ఇలా అన్ని పార్టీలలో అధినాయకత్వం జోకుడు బ్యాచ్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం తో పార్టీ కోసం నమ్ముకున్న వ్యక్తి కోసం చమటోడ్చిన నిక్సాన కార్యకర్తలు చేజారిపోతున్నారు. పెద్ద లీడర్ మండలాల పర్యటనకు వస్తే జోకూడు బ్యాచ్ ఆ కార్ లో తిరగడం చూసి విసిగిపోతున్నారు. పెద్ద లీడర్ ను గెలిపించడం కోసం గడప గడపకు వెళ్లి ఓట్లు వేయించేది మేము అయితే ఏసి కార్ లో తిరిగేది వాళ్ళు అంటూ నిరాశ చెందుతున్నారు. అలా అయిన కష్టపడిన దానికి ఏమైనా ప్రాధాన్యత ఉంటుందా అంటే అది లేదు. పక్కన కూర్చునోడి మాటలు వింటూ కష్టపడే కార్యకర్తలను దూరం పెట్టుకుంటూ నష్టాన్ని దగ్గర చేసుకుంటున్నారు. అలా ఒక్కసారి కమలాపూర్ మండలంలో ఉన్న రాజకీయ పార్టీ ల పరిస్థితి ఏంటో చూద్దాం..

## బిఆర్ఎస్ పార్టీ

కమలాపూర్ మండలం ఒకప్పుడు నియోజకవర్గం గా ఉండేది. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న కమలాపూర్ నియోజకవర్గం 2004 లో గులాబీ మయం అయింది. అప్పటికే జై తెలంగాణ నినాదం తో స్వరాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమాలు జరుగుతున్నాయి. ఆ క్రమంలోనే కమలాపూర్ కి చెందిన ఈటల రాజేందర్ ను తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకుంది. 2004 మొదలు 2018 వరకు తిరుగులేని పార్టీ గా అవతరించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత జరిగిన ఎన్నికల్లో గెలిచిన ఈటల ఆర్థిక మంత్రి గా మండల అభివృద్ధితో పాటు నమ్మి నడిచిన వారికి అండగా నిలిచారు. 2021 లో పార్టీ నుండి గెంటివేయబడిన ఈటల రాజేందర్ పార్టీకి శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు. అనంతరం జరిగిన శాసన సభ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నుండి గెల్లు శ్రీనివాస్ ను అభ్యర్థిగా పెట్టి బీజేపీ అభ్యర్థి అయిన ఈటల రాజేందర్ పై పోటీకి దింపిన కమలాపూర్ మండల ప్రజలు ఈటల రాజేందర్ ను ఆదరించి అక్కున చేర్చుకున్నారు. కానీ ఉప ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన పాడి కౌశిక్ రెడ్డి కి 2023 ఎన్నికల్లో టికెట్ ఇచ్చి బరిలో నిలిపింది. కమలాపూర్ మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మధ్య స్వల్ప ఓట్ల తేడాతో మొదటి రెండవ స్థానాల్లో నిలిచారు. జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిచిన కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండలం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు జరిగితే అత్యధిక స్థానాలు గెలుచుకోవడం లో బిఆర్ఎస్ పార్టీ ముందు వరుసలో ఉంటుంది. గతంలో మండల బిఆర్ఎస్ పార్టీలో కూడా పాత కొత్త అనే అసమ్మతి సెగలు రాజుకున్నాయి. అసమ్మతి తో ఉన్న నాయకులను సమన్వయం చేసుకుని సర్ది చెప్పి పార్టీ కోసం కష్టపడాలి అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వారిని కోరినట్లు తెలిసింది. కానీ ఇందులో కూడా చాలా మంది యువ నేతలు మి కోసం మేము ఎంతో కష్టపడ్డాం మాకు స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే వద్ద కుర్చుకుని పట్టుబట్టారు అని సమాచారం. టికెట్ ఇవ్వకుంటే మౌనం వహిస్తామని ఎవరికోసమో మేము పని చేయలేమని తేల్చి చెప్పినట్లు తెలుస్తుంది. కష్టపడిన యువ నేతలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అవకాశం ఇస్తాడా లేడా చూడాలి మరి.

## భారతీయ జనతా పార్టీ

కమలాపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీకి గతంలో అంత పెద్దగా ఆదరణ లేదు. స్థానిక ఎన్నికలు వస్తే నిలబెట్టడానికి అభ్యర్థులే లేని పరిస్థితి ఉండేది. అలాంటిది 2021 లో జరిగిన ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ విజయంతో పార్టీలో జోష్ పెరిగింది. పూర్తి స్థాయి లో బూత్ కమిటీల ఏర్పాటుతో తిరుగులేని పార్టీ గా అవతరించే సమయంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గాలు అనే మంటలు పెట్టి పాత కొత్త అనే బేధాలు చూపెట్టి పార్టీ సంస్థగత నిర్మాణంలో ఈటల వర్గీయులకు పదవులు రాకుండా చేశారు అనే ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి. ఈటల వర్గం లీడర్లు గత కొద్ది రోజుల క్రితం సమావేశం అయి తమ భవిష్యత్ ఏంటి అని పార్టీలో పదవులు రాలేదని,స్థానిక ఎన్నికలలో టికెట్ రాకుంటే పరిస్థితి ఏంటనే ప్రశ్న పై ఆ సమావేశంలో చర్చ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈటల ను కాదని బీజేపీ టికెట్ లు ఇచ్చి నిలబెడితే గెలిచే సత్తా ఎవరికి లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ఈటల చెప్పిన వారికి టికెట్ వస్తుందా బండి వర్గానికి టికెట్ వస్తుందా రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి ఈటల వర్గీయులు మా భవిష్యత్తు ఏంటని శామీర్ పేట లోని ఆయన నివాసానికి వెళ్లి ఈటల తో సమావేశమయ్యారు. తప్పకుండా పార్టీ టికెట్ వచ్చేలా చేస్తానని గెలిపించుకుని తీరుతానని ఈటల హామీ ఇచ్చినట్లు సమాచారం.

## కాంగ్రెస్ పార్టీ

కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కి కొంత మేరకు పట్టు ఉంది. ఎమ్మెల్యే ఎవరు ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన సంక్షేమ పథకాలతో గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ మాత్రం చెరిగిపోలేదు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్న పెద్ద లీడర్లం అని చెప్పుకుతిరిగే వాళ్ళు అమ్ముడుపోయిన కూడా ఓటు బ్యాంక్ మాత్రం ఎప్పుడు అమ్ముడుపోలేదు. గమ్మత్తు అయిన విషయం ఏంటి అంటే కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ లో వెన్నుపోటు దారులే ఎక్కువ. ఉప ఎన్నికల సమయంలో ఈటల రాజేందర్ కి అమ్ముడు పోయారు అనే ఆరోపణలు ఉండగా,2023 శాసనసభ ఎన్నికల్లో వచ్చిన కాడికి వెనుకేసుకుని మౌనం వహించారు అనే ఆరోపణలు ఉన్నాయి. మొన్నటి వరకు ప్రణవ్ బాబు గానే సాగిన రాజకీయం కొత్తగా బల్మూరి వైపు వెళ్తుంది. పార్టీని నడిపించడంలో ప్రణవ్ బాబు విఫలం అయ్యారు అంటూ బహిరంగంగానే కార్యకర్తలు చెబుతున్నారు. బల్మూరి వెంకట్ మళ్ళీ రావాలి అంటూ పెద్ద ఎత్తున కమలాపూర్ మండల కేంద్రం గా ర్యాలీలు కూడా నిర్వహించారు. పార్టీ ఇన్చార్జ్ అయిన ప్రణవ్ బాబుకి కమలాపూర్ మండలం తలనొప్పిగా మారింది. ప్రణవ్ బాబు కు దగ్గర గా ఉండే కమలాపూర్ మండలంలో ఓ గ్రామానికి చెందిన నాయకుడి చెప్పుడు మాటలతోనే నాయకులు చెల్లాచెదురు అవుతున్నారు అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాయకుడిని అని చెప్పుకుని తిరిగే ఆ వ్యక్తి తో ఓటు బ్యాంక్ శూన్యం అని తెలిసిన కూడా ప్రణవ్ బాబు వెంట పెట్టుకుని తిరగడంతో నష్టం జరుగుతుందని చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైతం కమలాపూర్ మండలంలోని తన వర్గం నాయకులకు నేరుగా అధిష్టానం నుండే పేర్లు పంపించి టికెట్ ఇప్పిస్తానని హామీ కూడా ఇచ్చినట్లు మండలంలో టాక్ నడుస్తుంది. ప్రణవ్ బాబు, బల్మూరి వెంకట్ వర్గ పోరులో ఎవరు నెగ్గుతారో చూడాలి.

# పులి అడుగులేనా ?

## కలవరపాటుకు గురవుతున్న ప్రజలు



మల్హర్, జులై 20 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామం శివారు లో ఉన్న నాగులమ్మ దేవాలయ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం పులి అడుగులను పోలి ఉన్న కొన్ని గుర్తులను చూసిన ప్రజలు పులి గుర్తులుగా భావిస్తూ భయభ్రాంతులకు గురవుతున్నారు. అవి పులి గుర్తులేనా కదా అని సమీప గ్రామాల ప్రజలు చర్చించు కుంటున్నారు. ఈ విషయం పై అటవీ శాఖ అధికారులు అవి పులి ఆనవాళ్లేనా లేక మరే ఇతర జంతువు అడుగుల అన్నది తేల్చాల్సి ఉంది. ఏది ఏమైనా అటవీ గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చర్చించుకుంటున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి వెంటనే మండలంలోని అటవీ ప్రాంతంలో పులి ఉందా లేదా అని తెలిస్తే తప్ప ప్రజల భయాందోళన వీడేల లేని పరిస్థితి ఆయా గ్రామాల్లో నెలకొంది.

# భూపాలపల్లి హైటెక్ కాలని నూతన కమిటి ఎన్నిక



భూపాలపల్లి టౌన్ జులై 20 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డ్ హైటెక్ కాలనీలో (వెంగళరావు నగర్ వెంచర్) ఐదవ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కాలని పూర్వపు అధ్యక్షుడు తూడి బాస్కర్ రెడ్డి , ప్రదాన కార్యదర్శి పిన్నింటి శ్రీనివాస రావులు తెలిపారు. నూతనంగా కాలని అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ క్యాతం సతీష్ కుమార్, ప్రదాన కార్యదర్శి బొమ్మకంటి పవన్ కుమార్ గెలుపొందారని తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా సామల లక్ష్మా రెడ్డి, సాదు సదానందం, ముఖ్య సలహా దారుడిగా రత్నం రోషిరెడ్డి,లు ఎన్నిక కాగాఉపాధ్యక్షులుగా పైతారి మహేష్,పంచనేని రామారావు, కార్యదర్శి గా చల్ల రవీందర్ రెడ్డి, గోపతి రాజు,రాగుల కనకయ్య,సట్ల సరేష్, కోశాదికారిగా పసునూటి సుమన్, గండు శ్రీదర్ ,సహాయ కార్యదర్శిగా గొల్ల శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్,కోడారి రవి,సలహాదారుడిగా అంగిడి సతీష్ ,సల్ల సంపత్, సోషల్ మీడియా ఇంచార్జ గా నిమ్మతి జితేందర్, కర్రే రాజు లు గెలుపోందారు.ఈ సందర్బంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు ఈ బాద్యతలు అప్పగించినందుకు కాలని వాసులకు దన్యవాదాలు తెలుపుతూ,కాలని అభివృద్ధి కోసం మరింత కృషి చేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. కాలనీ అభివృద్ధికి పాత కమిటీ సభ్యుల సలహాలు సూచనలు కాలనీ పెద్దల సలహాలు సూచనలు తీసుకోని ఏకాభిప్రాయంతో అహర్నిశలు కృషి చేసి కాలని అభివృద్ధి కి తోర్పడుతామని తెలిపారు.





# ఓటమి గెలుపునకు నాంది

### క్రీడాకారులు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

### క్రికెట్ లో టీం స్పిరిట్ కొనసాగించాలి

### అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్

హనుమకొండ, జూలై 20 మేజర్ న్యూస్ (సూర్య): క్రీడాకారులు లక్ష్యాలను ఏర్పరచుకొని క్రీడారంగంలో మంచి పేరు తీసుకురావాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం ఎస్పీ క్రికెట్ అకాడమీ హనుమకొండలో డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ ,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ ప్రభుత్వ కళాశాల హనుమకొండ ఎస్పీ క్రికెట్ అకాడమీ హనుమకొండ క్రీడాకారులకు ఆత్మవిశ్వాసంతో క్రీడల్లో రాణించడం ఎలా అనే విషయంపై కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ఆటల్లో పాల్గొనాలని, గెలుపు ఓటములు సాధారణంగా తీసుకోవాలని,ఓటమికి కృంగిపోవద్దని ఓటమి తర్వాత ఉండే గెలుపు కొరకు ప్రయత్నం కొనసాగించాలని, స్థిరత్వంతో కూడిన ప్రయత్నమే ఆటల్లో గెలుపుకు పునాదని తెలిపారు.క్రీడాకారులు ఆటల్లో చురుకుగా పాల్గొనడం కాకుండా ఇంటి వద్ద తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో తో క్రమశిక్షణతో మెలగాలని ,క్రికెట్ అనే ఆట టీమ్ గేమ్ కాబట్టి టీం స్పిరిట్ కొనసాగించాలని టీం స్పిరిట్ వల్ల ఒక క్రీడాకారుడు బాగుండమే కాకుండా క్రీడాకారులందరూ రాణిస్తారన్నారు.ఒక చిన్న లక్ష్యం చేరిన తర్వాత ఆపై లక్ష్యానికి ప్రణాళిక రచించుకోవాలని అక్కడికి చేరుకోగానే పైకి వెళ్ళడానికి ప్రణాళిక రచించాలని ఆ ప్రణాళికను అమలు పరిచి మంచి పథకాలు సాధించాలని ఆకాంక్షించినారు.పాఠశాల స్థాయిలో గెలు పొందగానే జిల్లాస్థాయి లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని లక్ష్యాన్ని ఏర్పరచుకో వాలని భవిష్యత్తులో జాతీయ క్రికెట్ ప్లేయర్గా ఎదగాలని తెలిపారు.ఈ సందర్భంగా క్రికెట్ అకాడమీ నిర్వాహకులు ఆర్కే మాట్లాడుతూ ఎస్పీ క్రికెట్ అకాడమీ గత పది సంవత్సరాలుగా సేవలందిస్తుందని ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్దుతుందని జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయిలో పాల్గొని ఎన్నో అవార్డులు పొందారని అన్నారు.అనంతరం నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్కే సర్ రవి,రాజ్ కుమార్ ,రమేష్ రవిశంకర్ ,సురేష్, డాక్టర్ రవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక

### ఆరేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలో భారీ చేరికలు

గీసుగొండ జులై 20 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డా.పెసరు విజయ చందర్ రెడ్డి అన్నారు.ఆదివారం గీసుగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేం ద్రమోదీ పరిపాలనా పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు.పార్టీలో చేరినవారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చోక్కం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు కొంగర రవి,సల్ల రాజు,అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి ములుగురి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి శంకర్ రావు,కత్తి వెంకన్నా, ఏడకుల రాజిరెడ్డి, కోట్రా తిరుపతి,జాన్ విక్రమ్,ఆరేపల్లి బూత్ అధ్యక్షుడు తుమ్మనపల్లి వంశీ కృష్ణ,గట్ల భిక్షపతి, కత్తివెంకన్న,ఆకులవెంకన్న, రాజశేఖర్, అరకట్ల ప్రవీణ్, బాలరాజు,చిలువేరు శివ,పేర్వాల అనిల్,వినయ్,తిప్పారపు సురేష్,తిప్పారపు సాయికిరణ్, మంద శ్రీకాంత్,పేర్వాల వినయ్, తిపారపు ప్రశాంత్, బుస్సారి ప్రదీప్, నితిన్, మందరాజు, వనపర్తి వినోద్, వనపర్తి శ్రవణ్, లాడే శ్రీధర్, విగ్నేష్ తుమ్మనపల్లి రాజు, తిప్పారపు ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల పింఛన్లు పెంచాలి

### ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ

### జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ

### రుద్రారపు రామచంద్ర మాదిగ

టేకుమట్ల జూలై 20 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాం గులు, వృద్ధులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు,గీత కార్మికులకు, బీడీ కార్మికులకు అందించే పింఛన్లను పెంచాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ, భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి రుద్రారపు రామచందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ, జిల్లా ఇన్చార్జ్ రుద్రారపు రామచందర్ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, నేత,గీత కార్మికులకు, బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెంచాలని, పూర్తిస్థాయిలో కండరాల క్షీణత కలిగిన వారికి 15వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన చలో హైదరాబాద్ విజయవంతం చేయడానికి ఈనెల 25న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నాడని పిచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.





వికలాంగుల మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షులు అంబుల కుమారస్వామి ఉపాధ్యక్షులు పోతుగంటి కుమార్

ప్రధాన కార్యదర్శి కోంద్ర తిరుపతి. సహాయ కార్యదర్శి మాచర్ల ఓదెలు, సంయుక్త కార్యదర్శి కానుగంటి మహేందర్, కోశాధికారి కాసాని మల్లయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, బోయిని కిష్టయ్య, ఇల్లందుల శంకర్ మాదిగ, ఎలుకటి నరసయ్య మాదిగ, కొంద్ర పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగం లో వినూత్న మార్పులు

### సీటింగ్ ఆసక్తికరమైన ప్రయోగం

### విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకే యూ ఆకారం లో సీటింగ్

### కాలంతో పాటు విద్యావ్యవస్థలో కూడా మార్పులు రావాలి

### అధునాతనమైన బోధన, పోషకాలు కలిగిన ఆహారం,

### మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని ప్రభుత్వం సీటింగ్ పద్దతికి ఆదేశాలు జారీ చేసిందని ఇందుకు అనుగుణంగా జిల్లా లోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలో సీటింగ్ అమరిక యు ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూ యు సీటింగ్ వల్ల విద్యార్థులందరి కాన్సంట్రేషన్ ఉపాధ్యాయుల బోధన వైపు ఉండి వారి అభ్యసన మెరుగవుతుందనీ అన్నారు. తరగతి గది విస్తీర్ణం, అందులో ఉండే విద్యార్థుల సంఖ్యను బట్టి యు అకార సీటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. తరగతి గదిలో ఈ విధానంలో కూర్చోబెడితే విద్యార్థుల మధ్య అసమానతలను తొలగిపోయి




, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. పాఠ్యాంశాల బోధన విషయం లో వెనుకభాగంలో కూర్చున్న విద్యార్థులను పరిశీలించడం పూర్తి స్థాయిలో వీలు కాదు కానీ యు ఆకారంలో ఈ సీటింగ్ విధానం వల్ల ప్రతి ఒక్కరిని దగ్గరగా,సులభంగా వింటున్నారా లేదా అని తెలుసుకోవచ్చు అని తెలిపారు. బ్యాక్ బెంచి స్టూడెంట్స్ సరిగ్గా చదవరు అని ముద్రపడిన వారిలో ఈ పద్ధతి ద్వారా వారి ఏకగ్రత ను, సామర్థ్యాలను పెంపొందించ వచ్చునని తెలిపారు.తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా కదలగల సౌకర్యం ఉంటుందని , ముఖ్యంగా విద్యార్థులు తక్కువగా ఉన్న తరగతులలో, చిన్న సమూహాలలో బోధనకు ,ఉపాధ్యాయుల వ్యక్తిగత పరిశీలనకు అనువుగా ఉంటుందని తెలిపారు.విద్యార్థులను వరుసలో జత చేయడం, విద్యార్థులు వారి పక్కన కూర్చున్న వారితో సులభంగా అభ్యాసాన్ని పంచుకోవడం వీలవుతుందని పేర్కొన్నారు. పరధ్యానంగా ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు



సులభంగా గమనించవచ్చునని, ఆకారంలో ఉండే సీటింగ్ ఉపాధ్యాయులు , విద్యార్థుల మధ్య ఇంటరాక్షన్ను పెంచుతుందని తెలిపారు. సాధారణంగా మాట్లాడటానికి ఇష్టపడని విద్యార్థులక్కు ఆకారంలో సీటింగ్ అమర్చినప్పుడు తరగతి గదిలో చురుగ్గా ఉంటారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ సీటింగ్ పద్దతిలో విద్యార్థుల మనోధైర్యాన్ని మెరుగవుతుంది. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడిని, బ్లాక్ బోర్డును, ఇతర క్లాస్మేట్స్ను చూడగలరు. ఉపాధ్యాయుడు విద్యార్థులందరితో మాట్లాడగలరు. ఇతర విద్యార్థుల మాట వినడానికి, వారితో చర్చించడానికి సహాయపడుతుందని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులందరూ ఏం చేస్తున్నారో ఉపాధ్యాయుడు సులువుగా గమనించవచ్చునని, విద్యార్థులు తరగతుల్లో మరింత శ్రద్ధ పెట్టేందుకు సహాయపడుతుందన్నారు.



సమూహ అభ్యసన సులభమౌతుందని, నలుగురు నుండి ఆరుగురు విద్యార్థులతో కూడిన చిన్న సమూహాల ఏర్పరిచవలసిన అవసరం వచ్చినప్పుడు, విద్యార్థులు త్వరగా మరొక జత డెస్క్ వైపు తిరిగి ఒక సమూహాన్ని ఏర్పాటు చేసుకొని గ్రూప్ వర్క్ చేసుకోవచ్చని తెలిపారు. బహుళ తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు ఈ సీటింగ్ అమరిక విజయవంతంగా తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు తమ పాఠ్యాంశ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి , ఉపాధ్యాయులతో ముఖాముఖి సంభాషించడానికి కూడ చాలా అనువుగా ఉంటుందన్నారు. ప్రయోగత్మకంగా అమలు అయ్యే ఈ పద్దతి వల్ల విద్యార్థులకు మెడ లేదా ఇతర అనారోగ్య సమస్య లు తలెత్తితే.. వెంటనే సీటింగ్ లో మార్పు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.




# విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో సెక్రటేరియట్

### యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్

హనుమకొండ, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య: విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం జూలై 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ పోస్టర్ ను అంబేద్కర్ సెంటర్ కూడలి వద్ద విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యల పరిష్కారానికై ఈ నెల 23న చలో సెక్రటేరియట్ ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు లేకుండా చూస్తామని చెప్పి పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని అన్నారు .ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నార న్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి




కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకు వస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను పిలుస్తున్నాయని అన్నారు. కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని పేర్కొన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఇతర బకాయిలు, విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రన చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టౌన్ సెక్రెటరీ రాకేష్ , జిల్లా నాయకులు మనోజ్, నాయకులు దినేష్, చిన్న, బన్నీ, శివ, శ్రీనివాస్, ప్రణయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక చేయుత

### అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

భూపాలపల్లి రూరల్, జులై 20 మేజర్ న్యూస్ సూర్య: చిన్ననాటి స్నేహితునికి అండగా నిలిచారు 2007- 08 పదవ తరగతి పూర్వ విద్యార్థులందరూ ఏకమై ఆర్థిక చేయూత అందించారు గొర్లవీడు గ్రామానికి చెందిన దోమల దేవేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న తన స్నేహితులు ఆర్థిక ఇబ్బందులను గమనించి అండగా నిలిచారు.రూ. 22 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక సంపూర్ణ చారి, అంకం సురేష్ , మామిడి సంతోష్ ,చిట్టెంపెల్లి రాకేష్, రవి, బుర్ర సంపత్, ఎండి అప్రోజ్, దొడ్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి సిపిఐ



కాజీపేట జూలై 20 మెజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 62వ డివిజన్ వైయస్సార్ నగర్ లో గ్రామ శాఖ కార్యదర్శి రిల్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో సిపిఐ గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ ఇటీవల కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని, కాజీపేటలో నిర్మాణం అవుతున్న కోచ్ ఫ్యాక్టరీ కోసం రైతులు తమ భూమిని ఇచ్చిన రైతులకు లేదా వారి కుటుంబ సభ్యులకు రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇవ్వాలని, అదేవిధంగా స్థానిక యువకులకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, కాజీపేట మండల కార్యదర్శి మాలోతు శంకర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు రవి, యాకయ్య, బంతిపూల రాజేశ్వరి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు



భీమదేవరపల్లి, జూలై 20(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ ప్రజా పాలనపై రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని ఆ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కర్ణాకర్ అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజా పాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన సన్న బియ్యం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు తో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలల్లోనే పూర్తి చేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మళ్లీ నీరాజనం పలుకుతారని ధీమా వ్యక్తం చేశారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల గౌరవ అధ్యక్షుడిగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...



**చైర్మన్ గంట సంజీవరెడ్డిని సన్మానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...**

కేసముద్రం, జూలై 20: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల గౌరవ అధ్యక్షుడిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పాల్గొనగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ల గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# గుగులోత్ కిషన్ నాయక్ ను సత్కరించిన జస్టిస్ చంద్రయ్య



మహబూబాబాద్ జూలై 20 మెజర్ న్యూస్ (సూర్య) హైదరాబాదులో శనివారం హ్యూమన్ రైట్స్ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అనేక సామాజిక అంశాలపై ఉద్యమాలు చేస్తూ దళిత, గిరిజన, ఆదివాసి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గాను గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ ను హ్యూమన్ రైట్స్ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య ప్రశంసా పత్రము అందజేసి, సత్కరించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది రఘునాథ్, ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా రిటైర్డ్ ప్రొఫెసర్ డా. గాలి వినోద్ కుమార్ లు హాజరై మానవ హక్కులు,విలువలు అనేక సామాజిక పరిస్థితుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నలుమూలల నుంచి మనవహక్కుల కొరకు పనిచేస్తున్న కార్యకర్తలు, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళా సంఘాలకు ఫర్నిచర్ అందజేత




### వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డ్వాక్రా మహిళా సంఘాలకు మరిన్ని సేవలు అందిస్తాం..
### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

కేసముద్రం,జూలై 20:వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం మండలంలోని కల్వల,అన్నారం గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళ సంఘాలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఫర్నిచర్ ను అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ..మండలంలోని డ్వాక్రా సంఘాలకు ఏమైనా సౌకర్యాలు కావాలన్నా,వసతులు, నూతన భవనాలు కావాలంటే వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాందాటి కళావతి, మూల లావణ్య,గంట కవిత, జల్లె రజిత, కొయ్యగూరి కవిత, కొమ్మాల పద్మ, గంట పుష్పలత, గాడిపెల్లి ప్రమీల, పెద్దగాని సుజాత, పెదగాని మీనా,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, ఘంట రామ్మోహన్ రెడ్డి, కొమ్మాల జయేందర్ రెడ్డి, సామల చందు,అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు పృధ్వి, మండల కాంగ్రెస్ నాయకులు వాసు,భూక్య రామచంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి ని దర్శించుకున్న ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్





మహబూబాబాద్ జులై 20 మేజర్ న్యూస్ (సూర్య)హైదరాబాద్ ఆషాఢ మాస బోనాల సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళి నాయక్ దంపతులు కుటుంబ సమేతంగా లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉమా మురళి నాయక్అమ్మవారికి బంగారు బోనం సమర్పించిన అనంతరం ఎమ్మెల్యే కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డా. మురళి నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, మంచివర్షాలు కురిసి, పాడి పంటలతో, ఆయురారోగ్యంతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. మొదటి సారి లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్నానని,నేను కోరుకున్నది జరిగితే భవిష్యత్తులో కూడా అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొని బంగారు బోనం సమర్పిస్తానీ తెలిపారు. అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటునన్నారు.

## జనగామ పట్టణంలోని అమ్మ బావి ఉప్పలమ్మ శాకంబరి అవతారం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జులై 20):- జనగామ పట్టణంలోని రైల్వేటేషన్ సమీపంలో అమ్మ బావి వద్ద ఉప్పలమ్మ దేవాలయం. ఉప్పలమ్మ తల్లికి శాకంబరి అవతారంలో దర్శనమిచ్చారు. కోటెత్తిన భక్తజనంతో అమ్మవారి దర్శనం చేసుకొని కోరిన కోరికలుగా నెరవేర్చి తల్లిగా భక్తులు తెలిపారు. ఉప్పలమ్మ తల్లి పురోహితుడు పవన్ శర్మ మాట్లాడుతూ ఆషాడ మాసం చివరి ఆదివారం కావున అమ్మవారికి శాఖంబరిదేవి అవతారం లో దర్శనమిచ్చారు. దర్శనం కార్యక్రమం భక్తులతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## శ్వేతార్కలో ఆడి కృత్రికోత్సవ పూజ



వరంగల్ లీగల్: జూలై 20: మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కముల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఆడి కృత్తికోత్సవ పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ లో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవాసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిరికి విశేషంగా తొలుత గణపతి పూజ సుబ్రహ్మణ్య పాశుపత పూజ సంకల్పం విభూదితో అభిషేకం పంచామృతలతో అభిషేకం విశేష ద్రవ్యాలతో అభిషేకం, అనంతరం సుబ్రమణ్య స్వామి మూల మంత్ర హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ, శివం దువ్వేది, ఆనంద్ కుమార్ త్రిపాఠి, రోహిత్ ఉపాధ్యాయ, మనోజ్ త్రిపాఠి, హరికృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ భక్తులందరికీ మహా ఆశీర్వచనం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ నాగమణి శ్యాంసుందర్ వెంకట సాయి తేజ గంటా శ్రీనివాసరావు పద్మ తదితరులు పాల్గొనిఅన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందించారు.

# తాజా మాజీ ఉప సర్పంచ్ తండ్రి చిత్రపటానికి నివాళులు

**బీఆర్ఎస్ దేవరుప్పుల మండల నాయకులు**



దేవరుప్పుల జూలై 20 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్ తండ్రి కాశబోయిన యాదయ్య దశ దినకర్మ లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు,ల్ కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా మండల పార్టీ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య దుబ్బాక రత్నాకర్ రెడ్డి బస్వ వెంకన్న సులుగూరి మహేష్,పెద్ది రవీందర్ ఉడుత రాజ్ కుమార్ కోల యాదయ్య పెద్ది వెంకన్న లకావత్ లాలు కాశబోయిన మల్లేష్ దరగాని క్రిష్ణ చింత పరశురాములు గుండె రమేష్ ఫైండ్ల రవి భాషిపాక అశోక్ బాషిపాక వెంకన్న పడమటింటి కుమార్ గుమ్మడవెల్లి సోమేశ్ నల్ల రామచందర్ నీలసర్ప ప్రభాకర్ బస్వ యాదగిరి తోట రవి తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటా

**ఉమ్మడి జిల్లా చైర్మన్ ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చందుపట్ల రాజిరెడ్డి**




పరకాల, జూలై20, మేజర్ న్యూస్ సూర్య,సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటూ ముందుకు సాగుతానని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల జిల్లా ఫోరం అధ్యక్షులు చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఆదివారంనర్సంపేట మార్కెట్ లో వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మార్కెట్ కమిటీ చైర్మన్ లందరూ పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గంట సంజీవరెడ్డి ,జనరల్ సెక్రెటరీగా బనుక శివరాజ్, ఉపాధ్యక్షులుగా రేగా కళ్యాణి,రావుల హరీష్ రెడ్డి, ఇస్లావత్ సుధాకర్,కార్యదర్శిగా నల్ల ఆండాలు ఎన్నికైనారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా చైర్మన్ ల ఫోరం అధ్యక్షుడు చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వరంగల్ జిల్లాలోని మార్కెట్ ల యొక్క సమస్యలు పరిష్కారానికి, అభివృద్ధి కొరకు అందరి సహాయ సహకారాల సూచనలు తీసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,, జనగామ చైర్మన్ బనుక శివరాజ్, చిట్యాల చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఆత్మకూరు చైర్మన్ బీరం సునందా సుధాకర్ రెడ్డి, ములుగు చైర్మన్ రేగ కళ్యాణి, స్టేషన్ ఘనపూర్ చైర్మన్ జూలకుంట్ల లావణ్య, మహబూబాబాద్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, నెక్కొండ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కొడకండ్ల చైర్మన్ నల్ల ఆండాలు, పాలకుర్తి చైర్మన్ లావుడియ మంజుల, చేర్యాల చైర్మన్ నల్ల నాగుల శ్వేత, తొర్రూర్ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి ,భూపాలపల్లి చైర్మన్ గుంటొజు కిష్టయ్య,వర్ధన్నపేట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ నిస్పృహలకు లోనై మాట్లాడుతున్న ధర్మారెడ్డి



**అసత్య ప్రచారాలు మానుకోవాలి**

**అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు**

**నీ కార్యకర్తలు ఇల్లు ఇస్తామని ప్రొసీడింగ్ ల కు డబ్బులు వసూలు**

**నువ్వు ఏ గ్రామానికి వచ్చినా మా కాంగ్రెస్ గ్రామస్థాయి కార్యకర్త నీకు సమాధానం చెబుతారు**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్**

ఆత్మకూరు జులై 20, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అసత్యపచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం రమేష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక దృష్టితో నియోజకవర్గానికి ప్రతి ఏటా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి వారికి ఎక్కడ అవినీతి జరగకుండా పారదర్శకంగా బిల్లిప్పిస్తున్నారని అన్నారు. నీ కార్యకర్తల లాగా ఇండ్లు ఇస్తానని ప్రొసీడింగులకు డబ్బులు చేయడంలేదని గుర్తుపెట్టుకో. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులలో సన్న బియ్యం ,ఇందిరమ్మ ఇండ్లు ,కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతుబంధు వంటి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్లకు 600 కే మొరం లబ్ధిదారులకు ఇస్తుంటే మొరం అమ్ముకొని డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించిన ధర్మారెడ్డి ఏ గ్రామం కైనా వచ్చి నిరూపించాలని సవాల్ చేశారు. ఎమ్మెల్యే పై ఆరోపణ చేయడం మానుకోవాలని హితవు పలికారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపిటిసిలుగా గెలిచిన బిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అనడం ఆయన పార్టీ కార్యకర్తల పైన ఆయనకే నమ్మకం లేకనేనని తోచిన విధంగా మాట్లాడుతున్నారని,విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంట్రాక్టులు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చెరువులు కుంటలు నాశనం చేసి రోడ్డు పనులు చేసి డబ్బు దండుకున్నారని,అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని రమేష్ ఆరోపించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మండలంలోని 16 గ్రామాల స్థానాల్లో సర్పంచులు,ఎంపిటిసిలు గెలుచుకొని తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు ,గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# “ఉపాధి సిబ్బంది” వేతన వెతలు



**నాలుగు నెలలుగా అందని జీతాలు**

**ఆర్థిక ఇబ్బందులతో సతమతం**

భీమదేవరపల్లి, జూలై 20(మేజర్ న్యూస్ సూర్య):గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి స్థానికంగా ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకంలో భాగస్వాములవుతున్న వారికే బతుకుదెరువు ప్రశ్నార్ధకంగా మారింది. నాలుగు నెలలుగా వేతనాలు అందక ఆయా ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఉపాధి హామీ పథకంలో పనులు నిర్వహిస్తున్న సిబ్బందికి జీతాలు రాక జీవితాలు సాగక పోవడంతో ఉపాధి హామీ సిబ్బంది అప్పుల పాలవుతున్నారు. కుటుంబం గడవడానికి అప్పులు చేయాల్సి వస్తుందని జిల్లా అధికారులు చొరవ తీసుకొని జీతాలను సకాలంలో ఇప్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. పాఠశాలలు పునః ప్రారంభమవడంతో పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దె, ఈఎంఐలు, నిత్యావసర సరుకులకు సైతం అప్పులు చేయాల్సి పరిస్థితులు తలెత్తడంతో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర శాఖలో బడ్జెట్ లేకపోవడం వల్లనే వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు. కాగా భీమదేవరపల్లి మండలంలో ఉపాధి పనులు నిర్వహించే ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది,ఏపీఓ కు సైతం జీతాలు నాలుగు నుంచి అందలేవని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ అవసరాలకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

## పరకాలలో చేపలు అమ్ముకుంటున్న స్థలంలోనే చేపల మార్కెట్ నిర్మించాలి

**మత్స్యకారులను ఆదుకోవాలి**

**టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్**



పరకాల, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణం లో 40 ఏళ్లుగా చేపలు అమ్ముకుంటున్న స్థలంలోనే చేపల మార్కెట్ నిర్మించి, మత్స్యకారులను ఆదుకోవాలని టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం పరకాల పట్టణం లోని చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం 2వ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పట్టణంలో కూరగాయల మార్కెట్ రోడ్ పై గత 40 ఏండ్లుగా చేపలు అమ్ముకుంటూ మత్స్య కార కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. వీరికి ప్రస్తుతం చేపలు అమ్ముకుంటున్న స్థలంలోనే చేపల మార్కెట్ నిర్మించి , మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల మత్స్యకారుల పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో మత్స్యకారులు చేపల వృత్తినే నమ్ముకొని ప్రధానంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. అనేక ప్రయోగాలు వృత్తిపరంగా చేస్తున్నారని అన్నారు. విద్యలో రాజకీయంగా, ఆర్థికంగా మత్స్యకారులు వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. మత్స్యకారులంతా పోరాటం ద్వారానే హక్కులు సాధించబడుతాయని, సమస్యలు పరిష్కారం అవుతాయని గొడుగు వెంకట్ అన్నారు. టిఎంకెఎంకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి సమ్మయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో 4 కోట్ల మంది ప్రజలకు పౌష్టికాహారం అందించడానికి కావాల్సినన్ని జల వనరులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో మత్స్య కారుల జనభాకు తగిన విధంగా బడ్జెట్లో నిధులుకాని, సామాజికంగా, రాజకీయంగా, రావాల్సిన వాటా దక్కలేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో మత్స్య వృత్తి అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, బడ్జెట్లో 10 వేల కోట్ల నిధుల కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం టీఎంకేఎంకేఎస్ పరకాల మండల నూతన కమిటీ 18 మందితో ఏర్పాటు చేశారు. పరకాల మండల అధ్యక్షులు గా బొజ్జం స్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా మోరె కుమారస్వామి ముదిరాజ్ లతో పాటు మరో 16 మందితో కమిటీ ఎన్నిక చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మోరే పరశురాములు, యాదగిరి, గోల్కొండ విక్రమ్, కుక్కల సారంగపాణి, కిరణ్, బోయిని రమేష్, బోయిని కొమురయ్య, బొజ్జమ్ శ్యామల, మోరే కోమల, వీర్ల మంజుల, గోల్కొండ హిమబిందు, గువ్వా రేణుక తదితర మత్స్య కారులు పాల్గొన్నారు .

### నీట మునిగి యువరైతు మృతి



సంగెం, జూలై 20 (మేజర్ న్యూస్ సూర్య )పశువులను కడిగే క్రమంలో నీట మునిగి యువరైతు మృతి చెందిన ఘటన సంగెం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పల్లార్ గూడ విఆర్ఎన్ తండాకు చెందిన అమర్ సింగ్ (32) పశువులతో ఆదివారం గొర్రు తోలేందుకు వెళ్లాడు. పని ముగిసిన అనంతరం పశువులను ఔసలికుంటలో కడుగుతుండగా కాలుజారి పడటంతో నీట మునిగి మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

**గుడి మరియు బడి పక్కనే బెల్ట్ షాపులు**

**మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**కానరాని ఎక్సైజ్ అధికారుల జాడ**

**గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం**

**ధనార్జనే ధ్యేయంగా మద్యం షాపు యజమానులు**

**ముందే సమాచారం మొక్కుబడిగా తనిఖీలు**

**నెల నెలా మామూళ్ల మత్తులో అధికారులు**

**మండల వ్యాప్తంగా సుమారుగా 55 బెల్ట్ షాపులు**




తరిగొప్పుల జులై 20 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలో బెల్ట్ షాపుల దందా రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ అక్రమ మద్యం వ్యాపారం జోరుగా సాగుతుంది సంబంధిత అధికారులు నెలనెలా మామూళ్ల మత్తులో తూగుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి అధికారులు తనిఖీలు చేసేటప్పుడు ముందే సమాచారాన్ని అందించి నామమాత తనిఖీలు చేస్తూ వెళ్తున్నారన్న సమాచారంతరిగొప్పుల మండల వ్యాప్తంగా జోరుగా ప్రచారం సాగుతుంది మండలంలో 15 గ్రామ పంచాయతీల గాను సుమారుగా 55 బెల్ట్ షాపులు ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు బెల్టు షాపు నిర్వాహకులకు మద్యం షాపు యజమానుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని మండల ప్రజలు వాపోతున్నారు తరిగొప్పుల మండలకేంద్రంలో 9నర్సాపూర్ 5 అక్క రాజు పల్లి 4అబ్దుల్ నాగారం 5 బొంత గట్టు నాగారం 3 అంకుషపూర్ 7 సోలిపూర్ 3 పోతారం 4 బోత్తలపర్రే 4 మాన్సింగ్ తండా 1 వెంకట్ తండా 2 జాల్ బాయ్ తండా 2 బొజ్యతండా 3 కొత్త తండా 3 ఇలా ఎక్కడ చూసినా గల్లి గల్లి లో మద్యం షాపులు కనిపిస్తున్నాయి కొన్ని గ్రామాలలో అయితే పక్కనే గుడి మరియు బడి ఉన్నాయి అయినా కూడా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల తో పాటు దేవాలయం కు వచ్చే వారికి ఇబ్బందిగా ఉందని భక్తులు అంటున్నారు మద్యం షాపులో కింగ్ ఫిషర్ బీర్ 180 రూపాయలకు విక్రయిస్తుంటారు అదే బెల్ట్ షాపులో 250 రూపాయలకు మద్యం బాటిల్ లో అమ్ముతున్నారు ప్రతి మద్యం క్వార్టర్ కు సుమారు 40 నుంచి 50 రూపాయలు వసూలు చేస్తూ బెల్టు షాపు నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు బెల్టు షాపులో ఎక్కువగా యువతతో పాటు మైనర్లు కూడా విచ్చలవిడిగా మద్యాన్ని సేవిస్తూ రోడ్లపైనే బాటిలను ధ్వంసం చేస్తూ బాగాచారులతోపాటు వాహనాదారులకు ఇబ్బంది కలగజేస్తున్నారని వ్యవసాయ కూలీలు వాపోతున్నారు ఇంత తెలిసినా కూడా ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనక ఆంతర్యం ఏముందని ప్రతినెల మామూలు వెళ్తున్నాయని అందుకే మొక్కుబడిగా తనిఖీలు చేస్తూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నరానీ గ్రామ ప్రజలు వాపోతున్నారు ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుండడంతో యువత తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన కఠిన చర్యలు అధికారులు తీసుకోవాలని తరిగొప్పుల మండల ప్రజలు వాపోతున్నారు.

# రైతు సమస్యలపై సీఎం ఇంటి ముందు ధర్నా చేస్తాం







**నీళ్లు రాక రైతుల పంటలు ఆగం,**

**దొంగ మాటలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం,**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి**

పెద్దవంగర,జులై 20, (సూర్య న్యూస్)రైతు సమస్యలపై సీఎం ఇంటిముందు ధర్నా చేస్తామని టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం పెద్ద వంగర మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ లో మాట్లాడిన దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు..రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజుల్లో నీళ్లు వదులుతారో చెప్పండి, అప్పటివరకు వేచి చూస్తాం తదుపరి కార్యాచరణ పాదయాత్ర చేసి ఈ ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే రైతులకు సాగునీరు అందియడమే మా ప్రధమ కర్తవ్యంగా భావిస్తూ ముందుకెళ్తామని,ప్రతి చోట కాలువల వెంబడి సాగులో ఉన్న పంట పొలాలు ఎండిపోతున్నాయి.రైతులకు భరోసాగా ఈ రైతు పాదయాత్ర చేపట్టానని, వానాకాలం పంటలకు నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. అన్నదాతల పట్ల కపట ప్రేమ చూపుతోందని వాపోయారు.కాలువలకు నీళ్లు ఇవ్వకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిముందు రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి హయాంలో ఇక్కడి శాసనసభ్యులు,అధికారులు నిద్రావస్థలో పని చేస్తున్నారని, కానీ కేసీఆర్ హయాంలో రైతులకు దేవాదుల, ఎస్ఆర్ఎస్పి ద్వారా 360 రోజులు నీళ్లు అందించామన్నారు.మూడు నెలల ముందే సమీక్షలు చేసి చెరువులు నిండు కుండాల నింపే ప్రణాళికలు సిద్ధం చేశామని గుర్తు చేశారు. రెండేళ్ల నుంచి రైతులు అరిగోసా పడుతున్నారని,ఇప్పటికైనా కాలయాపన చేయడం మానుకోవాలి అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వేలా ఎకరాలు నీళ్లు లేక ఎండిపోయాయని, రైతులకు రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ లేదని ఎద్దేవా చేశారు.సర్కార్ దొంగ హామీలు దేవుడెరుగు రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జనహోరు సంద్రమైన ఝాన్సీ రెడ్డి సభ









## ఝాన్సీ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తొర్రూర్ జూలై 20 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రురు మండలంలోని సోమరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామానికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాగానే సోమరం గ్రామం జనహోరు సంద్రంగా మారింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున డీజే లు, డోలు వాయిద్యాల మధ్య, మహిళలు కోలాటలతో ఘనంగా స్వాగతం పలికారు.కాంగ్రెస్ కార్యకర్తలు జెండాలు పట్టుకొని హర్షధ్వానాలతో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిమానం, మద్దతు ఝాన్సీ రెడ్డికి తెలియజేశారు. ఆదివారంఈ సమావేశాన్ని ఉద్దేశించి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు చాలా చైతన్యవంతులని, కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రుజువు చేయబోతున్నామని అన్నారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు. అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని, నా మనుమలను మనుమరాళ్లను కుటుంబాన్ని విడిచి పాలకుర్తి నియోజకవర్గమే నా కుటుంబంగా భావించి సమ్మక్క సారక్కలుగా ఈ ప్రాంత ప్రజల సేవకై దృఢనిచయంతో రావడం జరిగిందని ఝాన్సీ రెడ్డి తెలిపారు. కొంతమంది రాబందులు, అత్తా కోడలు వేరువేరు అంటూ అవాకులు చెవాకులు పలుకుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు పేర్లు మాత్రమే వేరు కానీ మా మనసులు మా ఆలోచనలు ఒకటేనని ఆమె పేర్కొన్నారు. నేను పాలకుర్తిలో అడుగుపెట్టిన నాటి నుండి అనేక అడ్డంకులు సృష్టించిన ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా, వెను తిరగకుండా పనిచేస్తూ నా పౌరసత్వాన్ని అడ్డుకున్న పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీ కోసం నా వారసత్వమైన యశస్విని రెడ్డిని బరిలో దించి మహిషాసురుడు లాంటి ఎర్రబెల్లి నీ తన మనవరాలు కన్నా చిన్న వయసున్న యశస్విని రెడ్డి చేతిలో చిత్తు చిత్తుగా ఓడించి పాలకుర్తి పొలిమర్లు దాటించానని సంగతి మీ అందరికీ తెలుసు అన్నారు. ఆనాడు ఎవరి అండదండలు లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకున్నా అదరకుండా బెదరకుండా పనిచేశాను. ఈరోజు అధికారం ఉంది ప్రభుత్వం అధికారంలో ఉంది ఇప్పుడు మీ సేవ చేయడానికి నన్ను అడ్డుకునే శక్తి కూడా ఈ ప్రాంతంలో ఎవరికి లేదని ఆమె తెలిపారు. గత 15 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గాన్ని సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దోచుకున్న ఎర్రబెల్లి, ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా శంకుస్థాపనలకే పరిమితమై మాటల్లో అభివృద్ధి చేతల్లో అవినీతికి పాల్పడ్డ ఎర్రబెల్లి దయాకర్ రావు, ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడగానే "దయ్యాలు వేధాలు వల్లించిన చందంగా" అభివృద్ధి మంత్రం జపించడం సిగ్గుచేటు అన్నారు. పదిహేనేళ్లుగా పాలకుర్తిని అభివృద్ధి చేయలేనోడు ప్రజలకు కనీసం ఓ గూడు కట్టించలేనోడు, ఓ రేషన్ కార్డు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యమైన పాలన చేసిన ఎర్రబెల్లి నిన్ను ప్రజలు పాలకుర్తి నుండి పర్వతగిరికి తరిమి కొట్టిన నీ తీరు మారకపోవడం ప్రజలు గమనిస్తున్నారని సంగతి మరిచిపోవద్దు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నీకు బుద్ధి చెప్పి పార్లమెంట్ ఎన్నికల్లో నీ పార్టీని బొందపెట్టిన పాలకుర్తి ప్రజలపై సవితి తల్లి ప్రేమ వలకబోయడం శోచనీయం అన్నారు. రాజకీయంగా ఆనాడు మేము లేకున్నా నియోజకవర్గంలో స్వచ్ఛంద సేవ సంస్థలతోటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని దానిలో భాగంగానే రాజకీయంగా ఈ ప్రాంత ప్రజలకు దగ్గరుండి సేవ చేయాలనే భావనతోనే అమెరికా లగ్జరీ జీవితాన్ని కూడా వదులుకొని నా కోడలైన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి నేను ఈ ప్రాంతంలో అడుగుపెట్టి పాలకుర్తి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్న సంగతి నువ్వు గుర్తుంచుకుంటే బాగుంటది అని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు నీకు ఈ ప్రాంతంపై ఇంకా దింపుడు కళ్ళం ఆశలు ఉన్నాయి కానీ, నీ పప్పులు ఇక్కడ ఉడకవు అనే సంగతి మరిచిపోవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలో కాకుండా అంతకంటే రెట్టింపు ఉత్సాహంతో ముందుకు పోయి ప్రతి ఎంపీటీసీలు జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులను కట్టకట్టుకున్నట్టుగా కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంటుందని ఆమె సవాల్ చేశారు. ఈ ప్రాంత రైతుల యొక్క సంక్షేమం కోసం వ్యవసాయానికి సంబంధించిన సాగునీరు అందించాలని, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎప్పుడో కలవడం జరిగిందని నీటిపారుదల శాఖ అధికారులకు కూడా ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి చెప్పడం జరిగిందని నీళ్లు రేపో మాపో విడుదల అయితయని అధికారుల ద్వారా తెలుసుకున్న ఎర్రబెల్లి, పాదయాత్ర పేరుతో ప్రజల్ని మభ్యపెట్టడం కోసం కొంగ జపం చేయబోతున్నాడని ఆమె ఎద్దేవా చేశారు. నీవు పాలకుర్తిలో పొర్లు దండాలు పెట్టిన ప్రజలు నిన్ను ఉపేక్షించారని నీ పగటి వేషాలకు ప్రజలు మోసపోయే స్థితిలో లేరని ఆమె తెలిపారు. అక్కడక్కడ నాపై ఆరోపణలు చేసుకుంటూ అమెరికాకు పంపించే ప్రయత్నాలు చేశారని ఎన్ని అవరోధాలు సృష్టించిన 40 ఏళ్ల వరకు అయినా నా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల యొక్క సేవకే మేము అంకితమైతమని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఓ సైనికులాగా పనిచేస్తున్నామని రాబోయే ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అయ్యేవిధంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు. అదేవిధంగా సోమరం గ్రామానికి సంబంధించిన రోడ్ల నిర్మాణం కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గానీ ప్రజలు కోరుకున్న విధంగా సంక్షేమ ఫలాలను మీకు అందే విధంగా కృషిచేసి అవసరమైతే మీ గ్రామాన్ని దత్తతగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ ఎర్రబెల్లి రాఘవరావు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తొర్రూర్ కాంగ్రెస్ మండల వర్కింగ్ అధ్యక్షులు మేకల కుమార్ టౌన్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ గ్రామ పార్టీ అధ్యక్షులు సహదేవ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రేవూరి సహకారంతో వార్డు ను అభివృద్ధి చేసుకుందాం

### పరకాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సోదా రామకృష్ణ





పరకాల, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా బాధ్యత తీసుకోవాలని పరకాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ అన్నారు. ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారంగా ప్రతి ఆదివారం నిర్వహించే సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని దృక్పథంతో మాజీ 20 వ వార్డు అధ్యక్షులు బొచ్చు శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ,మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ వార్డు ముఖ్య నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పనిచేసే విధంగా పాటుపడి అనేక సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధి చేసుకుందామన్నారు. సమావేశంలో పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ వార్డు మెంబర్ లక్కం వసంత, సాదు రఘువీర్, సాధు సుచిత్ర, బొచ్చు సాల్మన్, సాదు లక్ష్మి, రేండ్ల సంపత్ కుమార్, అశోక్, లక్ష్మి, విద్యులత తదితరులు పాల్గొన్నారు.

## కడుదుల మల్లమ్మ భౌతికదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి జూలై 20 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి మాతృమూర్తి కడుదుల మల్లమ్మ ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికిమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా పాలకుర్తి మండల కేంద్రంలో మండల యువజన నాయకుడు సరేంద్ర శంకర్ తండ్రి సలేంద్ర సుదర్శనం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శించారు.వారి వెంట భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండల నాయకులు కమ్మగాని నాగన్న, పాము శ్రీనివాస్, బానోతు మహేందర్ నాయక్,లాకావత్ సురేష్ నాయక్,బెల్లి యుగేందర్, సలేంద్ర సోమన్న,, ఎండి యాకుబ్, బండి కిరణ్, కందుకూరి రాజేంద్ర చారి, గాయపాక శ్రీనివాస్, కమ్మగాని సుధాకర్, బండి మధు, ఎండి ఇమామ్, కమ్మగాని వెంకటేశ్వర్లు, చిలువేరు గజేందర్,మాజీ ప్రజాప్రతినిధులు,భారత రాష్ట్ర సమితి నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అధికారం గురించి ఆలోచించాలి !













### పరికిపండ్ల నరహరి,ఐఎఎస్

హన్మకొండ, జూలై 20,అధికారం వచ్చిన తర్వాతనే సామాజిక న్యాయం వస్తుందని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రజా ఆరోగ్య, సాంకేతిక శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ,సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి తెలిపారు. ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ సౌజన్యంతో జన అధికార సమితి ఆధ్వర్యంలో హరిత కాకతీయ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్ లో ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష సదస్సు ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి వ్యాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకట రమణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పరికిపండ్ల నరహరి హాజరు కాగా విశిష్ట అతిథిగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు ద్యాస్యం వినయ్ భాస్కర్,వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, గోట్స్,షీప్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్,వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు,ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొరండ్ల కిషన్,కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజు,ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, ఇంటిలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ఓబీసీల పోరుబాట పుస్తక రచయిత, మధ్య ప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ బీసీలు ముందు సామాజిక న్యాయం గురించి ఆలోచించ వద్దని అధికారం గురించి మాత్రమే ఆలోచించాలని కోరారు.తెలంగాణలో బీసీలు సామాజిక న్యాయం గురించి ఆలోచించడం మూలంగానే అధికార దక్కించుకోలేక పోతున్నామని పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీలలో ప్రధానంగా ఐదు కులాలు అధిక సంఖ్య జనాభా కలిగి ఉన్నారని,ఈ ఐదు కులాలలో ఏ రెండు కులాలు ఏక తాటిపైకి వచ్చినా అధికారంలోకి చేచిక్కించు కోవడం ఖాయం అని పరికిపండ్ల అభిప్రాయపడ్డారు.ముందు ముఖ్యమంత్రి స్థానాన్ని బీసీలు కైవసం చేసుకున్న తర్వాత సామాజిక న్యాయం దానంతట అదే వస్తుందని,ఈ దిశగా బీసీలు ఆలోచించాలని పరికిపండ్ల నరహరి పిలుపు నిచ్చారు.కులాలను ప్రస్తుతం ప్రక్కన పెట్టి బీసీలంతా రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పరికిపండ్ల ఉద్ఘాటించారు.బీసీలు ఎన్నికల్లో పోటీ చేయడానికి డబ్బులు లేవని బెంగటీలవద్దని,ముందు వనరులను సృష్టించుకొని యుద్దానికి సిద్ధం కావాలని పరిపండ్ల నరహరి ధైర్యాన్ని నూరి పోశారు.ప్రస్తుతం మనల్ని ఏలుతున్న సామాజిక వర్గాలు కేవలం రెండు అగ్ర కులాల కలయికతో మాత్రమే రాజ్యాధికారం సాధిస్తున్నారని పరికిపండ్ల వివరించారు.ఇక బీసీలు అంతా ఒక తాటిపైకి వస్తే దాని పరిణామం ఏ విధంగా ఉంటుందో ఉహించాలని సూచించారు.బీసీలలో ఎన్నికల్లో పోటీ చేయాలని కసి ఉండాలని,దానికి తోడు ధైర్యం ఉంటే మనం అనుకున్న లక్షాలను అవలీలగా సాధించగలమని పరికిపండ్ల హితవు పలికారు.చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ల సాధించడానికి అనేక అడ్డంకులు ఉన్నాయని పరికిపండ్ల నరహరి స్పష్టం చేశారు.జనాభా ప్రాతిపదికన బీసీలు రిజర్వేషన్లుసాధించాలంటే ఆంక్షలు అధిగమించాలని అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేయగా బీసీల పోరుబాట పుస్తక సమీక్ష ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు,జన అధికార సమితి అధ్యక్ష కార్యదర్శులు చేరాల నారాయణ,కృష్ణమూర్తి,పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,సీనియర్ జర్నలిస్టు,వర్తమాన రచయిత గడ్డం కేశవమూర్తి,సీనియర్ జర్నలిస్టు వల్లాల వెంకట రమణ,పెరుక సంఘం రాష్ట్ర నాయకులు అల్లం నాగరాజు,గోప రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి,మున్నూరు సంఘం రాష్ట్ర నాయకులు మంద అయిలయ్య,హన్మకొండ,వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ,వలుస సుధీర్ కుమార్,పద్మశాలి అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంజి గణేష్,ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రేమ్ సాగర్,మాజీ కార్పొరేటర్ కుసుమ సతీశ్ కుమార్, ప్రొఫెసర్ వంగరి సూర్యనారాయణ, డాక్టర్ భేతి కవిత,పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవిందర్,పరకాల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి వేముల సదారాణి,పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్,కోశాధికారి గజ్జెల్లి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జన అధికార సమితి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పద్మజా దేవి వందన సమర్పణ చేశారు.

## అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ఎమ్మెల్యే రేవూరి లక్ష్యం

## పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్



పరకాల, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య, అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే పరకాల ఎమ్మెల్యే రేవూరి లక్ష్యం అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ 13వ వార్డు పరిధి లో పాస్టర్ బొచ్చు ప్రకాశం ఇంటి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు సమావేశంలో వార్డ్ పరిధిలోని సమస్యలపై సమన్వయ కమిటీ సభ్యుల దృష్టికి పట్టణ కమిటీ దృష్టికి తీసుకురాగా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. అనంతరం 13వ వార్డు ఇంచార్జ్ మెరుగు శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా సమావేశం నిర్వహించగా పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ పరకాల పట్టణాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి దిశలో నడిపించుటకు అనేక నిధులతో పరకాలలో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరకాల పట్టణం అభివృద్ధిలో శూన్యమై అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష చేసి ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించడమే ఎమ్మెల్యే రేవూరి ఏకైక ఏకైక లక్ష్యం అన్నారు. సమావేశంలో కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు , బొచ్చు సారయ్య, బొచ్చు బాబు, మెరుగు రామన్న, బొచ్చు భాస్కర్ ,బొచ్చు శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొచ్చు మహేష్ ,సరిత , బొచ్చు జెపి ,బొచ్చు జితేందర్ ,బొచ్చు శ్రీధర్, బొచ్చు బాబు, బొచ్చు మహేందర్ ,మెరుగు శ్రీనివాస్, మామిడి సురేష్, బాలాజీ ,వేణు ,నామాల సురేష్, ఎండి హాజీ, కరుణాకర్ ,బొచ్చు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన ద్వారానే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



పరకాల, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య, పరకాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం గ్రామ, వార్డ్ ల వారీగా భాగంగా పరకాల నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామ, పట్టణ, డివిజన్ లలో నిర్వహించే సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పాటుపడి, కృషి చేసే విధంగా అందరు సమన్వయంతో పనిచేయాలని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల పట్టణ పరిధిలోని రెండో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డులు, సీఎంఆర్, కళ్యాణ లక్ష్మి, మంజూరు చేయడం, అలాగే అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, తద్వారా వార్డులోని ముఖ్య నాయకులు, పెద్ద మనుషులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి,ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, వార్డ్ మాజీ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య ,కాంగ్రెస్ నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు అనంతరావు, బొచ్చు జెమిని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మడికొండ లలిత, బొచ్చు కట్టయ్య, బొచ్చు అనిల్, మడికొండ కవిత చెంగల్ రావు, ఏవైసీ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, వార్డ్ నాయకులు బొచ్చు రవి,బొచ్చు సంపత్, బొచ్చు రాజు, మంద వెంకటేష్, బొచ్చు సంపత్, ఒంటేరు చందర్, బొచ్చు వరప్రసాద్, బొచ్చు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలి



## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నల్లబెల్లి యువత యువ నాయకుడు మేడిపెల్లి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో 100 మంది యువకుల చేరిక

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి, జూలై 20, మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మేడిపల్లి రాజు ఆధ్వరంలో సుమారు వంద మంది యువకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు. రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని ఎమ్మెల్యే దొంతి అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. నియోజవర్గ అభివృద్ధి నిధులను సొంత ఏజెన్సీ కాంట్రాక్టు సంస్థలకు ఎమ్మెల్యే మళ్లించుకుంటున్నారని తెలిపారు. కాంట్రాక్టు పనుల కోసం ప్రాజెక్టు కడతానంటూ కొత్త డ్రామాలు మొదలుపెట్టారాని ఎద్దేవా చేశారు. రైతుల యూరియా కష్టాలు తీర్చలేని అసమర్ధత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశామని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, క్లస్టర్ బాధ్యులు ,మండల పార్టీ నాయకులు ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు..

## అమ్మవారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి





హనుమకొండ, జూలై 20, మేజర్ న్యూస్ సూర్యవరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్స్ పల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన నరహరికి ఆలయ ఈ.ఓ శేషుభారతి, ధర్మకర్త నార్ల సుగుణలు స్వాగతం పలికారు. దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్నపన మండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ధర్మకర్తలు నార్ల సుగుణ, జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, దేవాదలయ సిబ్బంది హరినాథ్, శ్రీ కృష్ణ, నవీన్, శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం కావడంతో దేవాలయానికి భక్తులు పోటెత్తారు.